**ప్రధాని నరేంద్ర మోదీకి అధ్యక్షుడు మెక్రాన్ టెలిఫోన్ కాల్**

ఆగస్ట్ 21, 2025

ఈ రోజు, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఫ్రెంచ్ రిపబ్లిక్ అధ్యక్షుడు గౌరవనీయులైన ఇమాన్యుయెల్ మెక్రాన్ నుండి ఫోన్ కాల్ అందుకున్నారు.

ఉక్రెయిన్, పశ్చిమ ఆసియా ప్రాంతంలో సంఘర్షణల శాంతియుత పరిష్కారం కోసం కొనసాగుతున్న ప్రయత్నాల పై నేతలు అభిప్రాయాలను పంచుకున్నారు.

వాషింగ్టన్‌లో యూరోప్, US మరియు ఉక్రెయిన్ నాయకుల మధ్య ఇటీవల జరిగిన సమావేశాల పై అధ్యక్షుడు మెక్రాన్ తన అభిప్రాయాలను పంచుకున్నారు.  ఆయన గాజాలో పరిస్థితి పై కూడా తన దృక్పథాలను పంచుకున్నారు.

సంఘర్షణలను శాంతియుతంగా పరిష్కరించడానికి, శాంతి, స్థిరత్వాన్ని త్వరగా పునరుద్ధరించడానికి భారతదేశం యొక్క స్థిరమైన మద్దతు గురించి ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

వాణిజ్యం, రక్షణ, పౌర అణు సహకారం, సాంకేతికత మరియు ఇంధన రంగాలతో సహా ద్వైపాక్షిక సహకార ఎజెండాలో పురోగతిని నేతలు సమీక్షించారు.  భారతదేశం-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి మరియు 2026 ను తగిన విధంగా 'ఆవిష్కరణ సంవత్సరం' గా గుర్తించడానికి వారి ఉమ్మడి నిబద్ధతను పునరుద్ఘాటించారు.

భారతదేశం మరియు EU మధ్య ఉచిత వాణిజ్య ఒప్పందం యొక్క ముందస్తు ముగింపుకు అధ్యక్షుడు మెక్రాన్ కూడా మద్దతు తెలిపారు.

అన్ని సమస్యల పై సంప్రదించడానికి వీలుగా సంబంధాలు కొనసాగించడానికి నాయకులు అంగీకరించారు.

న్యూ ఢిల్లీ

ఆగస్ట్ 21, 2025